# ఊపందుకున్న యాసంగి సాగు



సాగు చేసిన శనగ పంట

ముథోల్, డిసెంబర్ 9 : యాసంగి సాగు పనులు ఊపందుకున్నాయి. వ్యవసాయ పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. అధిక శాతం రైతులు శనగ పంటను వేస్తున్నారు. ప్రధాన పంటలుగా శనగ, మక్క, పొద్దు తిరుగుడు, కుసుమలు, జొన్నలు, ఎర్రజొన్న పంటలను సాగు చేస్తారు. పల్లెల్లో వ్యవసాయ క్షేత్రాలు పచ్చగా దర్శనమిస్తున్నాయి.

**పెరిగిన విస్తీర్ణం**

ముథోల్ మండలంలో సాగునీటి వసతి ఉన్న ప్రాంతాల్లో యాసంగి సాగు ఊపందుకున్నాయి. గతంతో పోలిస్తే బోరుబావులు రైతులు ఎక్కువగా వేసి పంటలను సాగు చేస్తున్నారు. నీటి ఎద్దడి లేకుండా పోయింది. బావుల, బోర్ల ద్వారా వందల ఎకరాలకు నీరందిస్తున్నారు. ముథోల్, తరోడా, ఎడ్‌బిడ్, ఆష్టా, బోరిగాం, మచ్కల్‌తో పాటు తదితర గ్రామాల్లో వేల ఎకరాల్లో శనగను సాగు చేస్తున్నారు.

**వేల ఎకరాల్లో పంటల సాగు**

మండలంలో ఈ సారి యాసంగిలో మొత్తం దాదాపు 14 వేల ఎకరాలు సాగులో ఉన్నట్లు వ్యవసాయాధికారులు తెలిపారు. ఇప్పటి వరకు ఈ విధమైన పంటలు వేసినట్లు వారు తెలిపారు. ఇందులో 8 వేల ఎకరాల శనగ, 5200 ఎకరాల మక్క, 123 ఎకరాల పొద్దు తిరుగుడు, కుసుమ 100 ఎకరాలు, జొన్నలు 250 ఎకరాలు, ఎర్ర జొన్న 160 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.

**ఆశాజనకంగా పంటల సాగు..**



ముథోల్ మండలంలో సాగు చేస్తున్న యాసంగి పంటలు ప్రస్తుతం ఆశాజన కంగా ఉన్నాయి. శనగ పంటలో పురుగు ఉధృతి ఎక్కువగా ఉండ డంతో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. తగిన సలహాలు రైతులకు అందిస్తున్నాం. ప్రధానంగా ఏఈవోలు వారికి అందుబాటులో ఉంటూ సలహాలు, సూచనలు అందజేశారు.

- ఏవో భాస్కర్



మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో భాస్కర్



సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన

# అల్ఫోర్స్‌లో సీపీఆర్‌పై అవగాహన

భైంసా, డిసెంబర్ 9 : భైంసాలోని అల్ఫోర్స్ పాఠశాలలో శనివారం సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గుండెపోటు రావడానికి గల కారణాలను ఆహారం ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. సీపీఆర్ ఎలా చేయాలో అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితిలో ప్రాణాలను కాపాడేందుకు ప్రతి విద్యార్థి సీపీఆర్ దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇందులో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# చలి చలి

**కుంటాల, డిసెంబర్ 9 : మండలంలో చలి తీవ్రమైంది. వేకువ జామున పొగ మంచుతో రోడ్డును కప్పి ఉంటున్నది. సాయంత్రం నుంచి ఉదయం వరకు మంచు కురుస్తున్నది.**



కుంటాలలో పొగమంచు కప్పి ఉండగా వాకింగ్ చేస్తున్న యువకులు

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



లస్మయ్య(ఫైల్)

నర్సాపూర్(జీ), డిసెంబర్ 9 : మండలంలోని గొల్లమాడ గ్రామంలో శనివారం కరెంటు తీగలు తగిలి ఓ మృతి చెందిన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అడవి జంతువుల నుంచి తన పంటను కాపాడుకునేందుకు కాపెల్లి పెద్ద లస్మయ్య తన చేను చుట్టూ ఇనుప తీగలు అమర్చి కరెంటు కనెక్షన్ పెట్టించాడు. ఈ క్రమంలో చేనుకు వెళ్లి పంటను పరిశీలిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు తీగలకు కాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి చిన్న కుమారుడు తోటకు వెళ్లి చూడగా తండ్రి అప్పడికే మృతి చెంది ఉన్నా డు. ఈ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మాన్ సింగ్ తెలిపారు.

# బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభం

భైంసా, డిసెంబర్ 9 : భైంసాలోని బస్టాండ్ లో మహాలక్ష్మీ పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని శనివారం పలువురు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇకపై రాష్ట్రంలో ఎక్కడికైనా మహిళలు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చని వారికి రూ. 0 టికెట్ ఇస్తారన్నారు. ప్రభుత్వ డా. పద్మావతి, డా. వనజ, ఆర్టీసీ సిబ్బంది, డా. దీప, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

**నిర్మల్‌లో..**

నిర్మల్ టౌన్, డిసెంబర్ 9 : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 10 లక్షల ఆరోగ్య బీమా పథకం ప్రారంభించడంతో కాంగ్రెస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులకు స్వీట్లు పంచారు. నాయకులు శ్రీహరిరావు పాల్గొన్నారు.

**సోన్‌లో..**

సోన్, డిసెంబర్ 9 : సోన్ మండల కేంద్రం లోని ఐబీ వద్ద నిర్మల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న బస్సుల్లోని



భైంసా : మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తున్న సిబ్బంది

ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు రాంనర్సింహారెడ్డి, మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**దిలావర్‌పూర్‌లో..**

దిలావర్‌పూర్ డిసెంబర్ 9 : దిలావర్‌పూర్ నిర్మల్ భైంసా 61 జాతీయ రహదారిపై పల్లె వెలుగు బస్సును నిలిని కాంగ్రెస్ అధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. మహిళలకు స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు తక్కల సాగర్‌రెడ్డి, అర్గుల రమణ, వసీం, సంగెం మనోహర్, సాయ న్న, నరేశ్, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భైంసా, డిసెంబర్ 9 : భైంసాలో ఆదివారం 132/33 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.


**PUBLIC NOTICE**

All the general public hereby informed that **Mr.Angar Rohit Kumar S/o. Prabhakar, Occ: Business, R/o. H.No. 1-27, Halda Village, R/M Kubeer, Dist. Nirmal, Telangana State** intended to deposit his tittle deeds of the over the property of the Open plot no.138 in Sy.No.159/ఈ/1, admeasuring 1200.00 Sq.feet +133.33 Sq.yards=111.47 Sq.Meters situated at Nearest H.No.4-3-1/203/28, Bhainsa, under limits of municipality Bhainsa, Dist. Nirmal. Telangana State which is bounded by East:20' wide road, West: Plot No.145, North: Plot No.139 and South: Plot No.137, at present **Mr. Angar Rohit Kumar S/o. Prabhakar** is intended to create **EQUITABLE MORTGAGE** in favor of M/s. Shriram Finance Ltd, Branch: Nirmal for the purpose of Small & Medium Enterprises loan.

As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time, shall not be entertained and considered. Hence this notice.

**Sd/- J.Krishna Mohan Rao,** Advocate
H.No.1-3-458, Shastrinagar, Nirmal
Cell : 99592 98938


## షీటీం సేవలను సద్వినియోగం చేసుకోండి

నిర్మల్ అర్బన్, డిసెంబర్ 9 : మహిళలు షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఎస్ఐ సుమాంజలి పేర్కొన్నారు. శనివారం నిర్మల్‌లోని ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళలకు షీటీం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలపై దాడులు, ఈవ్‌టీజింగ్ జరిగితే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలన్నారు. షీటీం సభ్యులు రమాదేవి, రాధిక, మహిళా హోంగార్డు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## 44,565 ధాన్యం బస్తాల కొనుగోలు

సారంగాపూర్, నవంబర్ 9 : ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో 277 మంది రైతులకు 44,565 బ్యాగుల వరిధాన్యాన్ని కొనుగోలు చేశారు. కౌట్ల(బీ) సొసైటీ పరిధిలోని ఐదు సెంటర్లలో 167 మంది రైతులవి 18,442 బస్తాలు, ఆలూర్ సొసైటీ పరిధిలోని ఆరు సెంటర్లలో 110 మంది రైతులవి 26,123 బస్తాలు కొనుగోలు చేశారు. జామ్ పెద్దూర్‌లో 40 మంది రైతులకు గానూ 6282, జామ్ చిన్నూర్‌లో 62 మందివి 5322, సారంగాపూర్‌లో 40 మందివి 3784, యాకర్‌పెల్లిలో 17 మందివి 2169, జౌళిలో ముగ్గురివి 885, చించోలి(బీ)లో 47 మందివి 5267, ఆలూర్‌లో 38 మంది రైతులకు గానూ 16,728, బీరవెల్లిలో 21 మంది రైతులకు గానూ 3730, కంటకెలో నలుగురివి 398 చొప్పున ధాన్యం బస్తాలను విక్రయించారు.

## బోధనలో మెళకువలు పాటించాలి

భైంసా, డిసెంబర్ 9 : బోధనలో మెళకువలు పాటించాలని సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి కిషన్ పేర్కొన్నారు. శని వారం నిర్మల్‌లోని సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి పాఠశాలలో ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు, దేశభక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, విభాగ్ కార్యదర్శి కట్ట నాగచారి, విభాగ్ సహాయ కార్యదర్శి సరికొండ దామోదర్, శ్రీధర్, కాశీనాథ్, సుదర్శన్, గోపాల్ కిషన్, సురేశ్, శివ కుమార్, అజయ్, రామ్మోహన్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం

కుభీర్, డిసెంబర్ 9 : కుభీర్‌లోని శివసాయి ఆలయం కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మ్యాకల నర్సప్ప, ఉపాధ్యక్షుడిగా బొయిడి దత్తాత్రి, ప్రధాన కార్యదర్శిగా బోడిగం ప్రసాద్, సహ కార్యదర్శిగా నాగభూషణ్ (మణి), కోశాధికారిగా ప్రతాప్‌సింగ్, సభ్యులుగా సిద్దంవార్ వివేక్, కందూర్ దత్తు, ప్రభాకర్ స్వామి, బింద్రే శంకర్, మేర అనిల్, గౌరవ అధ్యక్షుడిగా బీ పెంటాజీ, అనిల్, సలహాదారులుగా గడ్డం సంజీవ్, మేర సతీశ్‌ను ఎన్నుకున్నారు.


**PANCH SHEEL COLLEGE OF EDUCATION**
Gajulpet Street, PO:Nirmal, Dist. Nirmal. T.S.

**B.Ed MANAGEMENT SEATS (25%)**

**Applications are invited for the 25% B-Category B.Ed Management Seats from the eligible Candidate 2023-2024**

**Seats Available** ❖ Mathematics -02,❖ Bio Science -02, ❖ Social Studies -05, ❖ Physical Science -02, ❖ English -01.

**Eligibility** TS-Edcet, 50% Marks in Concerned Degree for "OC" and 40% for SC, ST, BC.

The last date for Admission and applications should reach to the office on or before 15-12-2023.

**Principal**

Cell:9666420004, 9948808786 Email:panchsheel.net@gmail.com